## దేవాలయ భూములు కౌలుకు వేలం



వేలంపాట నిర్వహిస్తున్న అధికారులు

వజ్రకరూరు మే 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జనార్ధన వెంకటేశ్వర స్వామి, చెన్నకేశవ ఆంజనేయస్వామి రామలింగేశ్వర, జనార్ధన ఆంజనేయస్వామి దేవాలయ భూములను శనివారం స్థానిక జనార్ధన వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో కౌలుకు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఉంగరాల కృష్ణయ్య ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. మొత్తం 98.3 ఎకరాలకు వేలంపాటి నిర్వహించగా 7 లక్షల 31 వేల రూపాయల ఆదాయం వచ్చిందని ఆయన తెలిపారు. గత సంవత్సరం 8 లక్షల 96 వేల రూపాయలు వచ్చిందన్నారు .ప్రస్తుత సంవత్సరం లక్ష 65 వేల రూపాయల ఆదాయం తగ్గిందన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొండయ్య తిమ్మప్ప దేవాదాయ శాఖ సిబ్బంది లాలేష్ , లోకేష్ పోలీస్ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బదిలీల హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు...!

ధర్మవరం, మే 24(ప్రభాతవార్త)




హెల్ప్ లైన్ సెంటర్ను ప్రారంబిస్తున్న ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిర్ ముత్యాలప్ప

ఏపీటీఎఫ్257 ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయ బదిలీల హెల్ప్ లైన్ సెంటర్ను స్థానిక ఎన్జీఓహోంలో శనివారం ఏర్పాటు చేశారు.ఈ సెంటర్ను ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బీకే ముత్యా లప్ప ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ ఉపాధ్యాయ బదిలీలకు సంబందించిన ఆన్లైన్లో నమోదు, ఆన్లైన్ లో నమోదులో వచ్చే సమస్య పరిష్కరించేందుకు ఈ హెల్ప్ లైన్ సెంటర్ను ఏర్పాటుచేయడంజరిగిందన్నారు. ఈ హెల్ప్ లైన్ ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 8గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమ ంలో ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, స్టేట్ కౌన్సిలర్ శ్రీనివాసులు, జిల్లా అడిటర్ నాగభూషణం, ధర్మవరం మండల అధ్యక్షులు ఈశ్వరయ్య, ప్రధానకార్యదర్శి శివానంద, పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు, సీనియర్ కార్యకర్తలు బయన్న, శంకర్ నారాయణ, వాసుకుమార్, హేమంత్కుమార్. గోపీనాథ్,శ్రీనివాసులురెడ్డి, శివయ్య, లోకేశ్ తదితరులుపాల్గొన్నారు.

## సచివాలయానికి సామగ్రి అందజేసిన ఆర్ఎస్ఎస్ కార్యకర్త...!

ధర్మవరం, మే 24 (ప్రభాతవార్త)



సచివాలయానికి సామాగ్రిని అందజేస్తున్న ఆర్ఎస్ఎస్ కార్యకర్త

పట్టణంలోని 5వ వార్డు సచివాలయానికి 7వ వార్డు కు చెందిన ఆర్ఎస్ఎస్ కార్యకర్త వేల్పుల తులసీదాస్ సామాగ్రిని అందజేశారు.ఆయన తన సొంత ఖర్చు రూ.5వేలు విలువ చేసే ఏ4 సైజు పేపర్ బండిల్స్, ఫైల్ ర్యాకెర్స్, పెన్నులు, నోట్బుక్స్, ప్యాడ్స్ తదితర సామాగ్రిని సచివాలయ సిబ్బందికి అందజేశారు. దీంతో సచివాలయ సిబ్బంది ఆర్ఎస్ఎస్ కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు.

## గుర్తుతెలియని వృద్ధుడు మృతి...!



మృతిచెందిన గుర్తుతెలియని వృద్ధుడు.

ధర్మవరం, మే 24(ప్రభాతవార్త)

పట్టణంలోని దుర్గమ్మగుడి పెట్రోల్ బంక్ ఎదురుగా బస్ స్టాప్లో ఓ గుర్తుతెలియని వృద్ధుడు మృతిచెందాడని వన్టేన్ పోలీసులు తెలిపారు. మృతునివయస్సు60 సంవత్సరాలు ఉంటుందని, ఈ వృద్ధుడి ఆచూకి తెలిసిన వారు 9494816259 నెంబర్ కు ఫోన్ చేయాలని పోలీసులు తెలిపారు.

## ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్నది రైతులను ఆదుకోండి వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగేష్

అమరాపురం మే 24 ప్రభాతవార్త




వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్ దృశ్యం

దేశానికి వెన్నుముక లాంటి రైతులకు ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్న తరుణంలో వేరుశనగ విత్తనాలు మరియు అంతర పంటల సాగుకు విత్తనాలు ఎరువులు అందించి ఆదుకోవాలని వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్ డిమాండ్ చేశారు. మడకశిర నియోజకవర్గంలో ప్రస్తుతం రైతులు ముందస్తుగా వేరుశనగ పంటను సాగు చేయడానికి మొగ్గు చూపుతున్నారని అధికారులు స్పందించి రైతులకు చేయూతనివ్వాలని ఆయన కోరారు. ఖరీఫ్ సీజన్ నందు గత ఏడాది వేరుశనగ పంట సాగు చేసి రాష్ట్రంలో అతివృష్టి అనావృష్టి కారణంగారైతులు సాగు చేసిన పంటలు చేతికందక అప్పుల పాలైన కూడా ప్రభుత్వం కనీసం పంట నష్టపరిహారాన్ని కూడా ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం తక్షణం రైతులను ఆదుకోవడానికి గత ఏడాది పెంట నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వడంతో పాటు ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్న తరుణంలో విత్తనాలు అందించి ఆదుకోవడంతోపాటు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా మడకశిర నియోజకవర్గంలో 1000 అడుగులు బోర్లు వేసినా కూడా రైతులకు వ్యవసాయ పంటలకు నీరు దొరకలేని దుస్థితి ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని చెరువులకు సాగునీరును హంద్రీనీవా పథకం ద్వారా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## విద్యుత్ ప్రమాద బాధితులను పరామర్శించిన పరిటాల శ్రీరామ్

బత్తలపల్లి, మే 24 ప్రభాతవార్త



విద్యుత్ ప్రమాదంలో గాయపడిన చిట్రా లింగమ్మను పరామర్శిస్తున్న పరిటాల శ్రీరామ్



ప్రమాదంలో గాయపడిన టిడిపి నాయకుడు చిట్రా నాగభూషణతో ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుంటున్న పరిటాల శ్రీరామ్

మండలంలోని ఎం.చెర్లోపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన బాధిత కుటుంబాలను ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పరామర్శించారు. శనివారం మండలంలోని ఎం.చెర్లోపల్లి గ్రామంలో విద్యుత్ ప్రమాద బాధితులను మండల టిడిపి నేతలతో కలిసి పరిటాల శ్రీరామ్ పరామర్శించారు. విద్యుత్ ప్రమాద వివరాలను బాధితులతో అడిగి తెలుసుకున్నారు.గత నెల 18న ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ ప్రమాదంలో టిడిపి నాయకుడు చిట్రా నాగభూషణ తండ్రి చిట్రా ఓబులేసు మృత్యువాత పడగా,చిట్రా నాగభూషణ, తల్లి చిట్రా లింగమ్మ, కురబ లక్ష్మి గాయపడిన విషయం తెలిసిందే.ప్రమాదం జరిగిన సమయంలో పరిటాల శ్రీరామ్ అందుబాటులో లేకపోవడంతో విషయం తెలుసుకున్న ఆయన మండల టిడిపి నేతలతో కలిసి ఎంచెర్లోపల్లిలో బాధితుల ఇళ్లకు వెళ్లి పరామర్శించారు.ఇంతకు మునుపు విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన చిట్రా ఓబులేసు చిత్రపటానికి పరిటాల శ్రీరామ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.బాధితుడు టిడిపి నాయకుడు చిట్రా నాగభూషణను ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు.పార్టీ తరఫున బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శ్రీరామ్ వెంట మండల టిడిపి కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి,గోనుగుంట్ల అమర్నాథ్ చౌదరి,కాకర్ల సురేంద్రనాయుడు,గంటాపురం జగ్గు,రామాపురం కేశవ,ఉమ్మాల చంద్రశేఖర్,రాఘవంపల్లి శీన, ఓబులేసు, తదితరులున్నారు.

## 'ఒక భూమి ఒక ఆరోగ్యం కొరకు యోగా'పై ప్రత్యేక సమావేశం

-ఆన్లైన్ లింక్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలన్న ఎంపీడీవో



సమావేశంలో మాట్లాడుతున్న యోగ గురువు తాటికొండ వెంకట్

ఉరవకొండ, మే 24 ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 21వ తేదీ నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర 'ఒకభూమి ఒక ఆరోగ్యంకొరకు యోగా' అన్ననినాదంతో నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాలపై పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ప్రత్యేక సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఎంపీడీవోబి.వి.రవిప్రసాద్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమాల్లో పాల్గొనదలచినవారు వైఒజిఎన్డిహెచ్ఆర్ఎ.ఎపి.జిఒవి.ఇన్ లింక్ద్వారా పేర్లునమోదు చేసుకోవాలన్నారు. నమోదైనవారు



హాజరైన అధికారులు, తదితరులు

నిబంధనల మేరకు గ్రామస్థాయి, మండలస్థాయి,రాష్ట్రస్థాయి (విశాఖపట్టణంలో జూన్ 21న ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరుగబోయే కార్యక్రమం)లో ప్రకటించబడే కార్యక్రమాల్లో పాల్గొనుటకుఅవకాశం కల్పించబడుతుందన్నారు. శారీరక, మానసిక పరమైన సమన్వయాన్ని సాధించడమే యోగా లక్ష్యంగా మండలంలో జూన్ 20 వరకు గ్రామస్థాయిలో నిష్ణాతులైన యోగా మాస్టర్లచే అవగాహన, శిక్షణ,ఆచరణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ పి.సతీష్కుమార్, ఎంఈవో హెచ్.ఈశ్వరప్ప, ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ వినీత, మండల పరిషత్ ఏవో శంకర్, యోగా మాస్టర్లు తాటికొండ వెంకట్, నాగమల్లి ఓబులేష్, వాణి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువతి కనిపించలేదని పోలీసులకు ఫిర్యాదు

బత్తలపల్లి,మే 24 ప్రభాతవార్త

మండల కేంద్రమైన బత్తలపల్లిలోని బీసీ కాలనీకి చెందిన యువతి కనిపించలేదని యువతి తల్లిదండ్రులు శనివారం బత్తలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రంలోని మండల నరసింహులు కుమార్తె మండల కళ్యాణి శుక్రవారం రాత్రి సుమారు 12గంటల సమయంలో ఇంటిలోతల్లిదండ్రులు నిద్రపోయిన తర్వాత ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నార న్నారు. తల్లిదండ్రులు నిద్రలేచి చూడగా తన కూతురు కనిపించకపోయేసరికి ఇంటి చుట్టుపక్కల,బంధువుల ఇళ్లల్లోవెతికినా ఆచూకీలేకపోవడంతోయువతి మండల కళ్యాణి తండ్రి మండల నరసింహులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బత్తలపల్లి పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## మహానాడుకు తరలి వెళ్లిన నియోజకవర్గ నాయకులు

అమరాపురం మే 24 ప్రభాతవార్త



జిల్లాస్థాయి మహానాడులో పాల్గొన్న నాయకులు

మడకశిర నియోజకవర్గం నుండి జిల్లా స్థాయి తెలుగుదేశం పార్టీ మహానాడుకు శనివారం మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలుపుట్టపర్తి నియోజకవర్గం కప్పల బండ వద్ద ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి టిడిపి మహానాడుకు అత్యధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమం నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తితోపాటు పగిలి జెడ్పిటిసి ఉమేష్, జిల్లా టిడిపి ఎస్సి సెల్ అధ్యక్షుడు మంజునాథ్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు టిడిపి కన్వీనర్లు పాల్గొన్నారు. అమరాపురం మండలం నుండి టిడిపి మండల కన్వీనర్ గణేష్, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, వలస టిడిపి పంచాయతీ కన్వీనర్ నాగరాజు,టిడిపి నాయకుడు రవి తదితరులు తరలి వెళ్లారు.

## వైభవంగా లక్ష్మినరసింహుని పల్లకీ ఉత్సవం

-స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించిన భక్తులు

ఉరవకొండ, మే 24 ప్రభాతవార్త



శ్రీవారి పల్లకీ ఉత్సవం జరుగుతున్న దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం వైశాఖ శుద్ధ ద్వాదశి శనివారం సాయంత్రం లక్ష్మినరసింహుని పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్బాబు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చగా ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాకెట్ల వై.నారాయణరెడ్డి, వై.రవీంద్రనాథ్రెడ్డిలకు ఘన నివాళులు

-రాకెట్ల గ్రామంలోని వారి ఘాట్లవద్ద కుటుంబ సభ్యుల పూజలు



రాకెట్లలో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, మే 24 ప్రభాతవార్త

దివంగత కమ్యూనిస్టు యోధుడు రాకెట్ల నారాయణరెడ్డి ఆయన తనయుడు వై.రవీంద్రనాథ్రెడ్డిలకు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వై.మధుసూదన్రెడ్డి, యువనేత వై.నిఖిల్రెడ్డి తదితరులు శనివారం ఘనంగా నివాళులర్పించారు. వారి 30వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలోగల వారి ఘాట్వద్ద ఉదయం వై.విశ్వేశ్వరరెడ్డి, వై.మధుసూదన్రెడ్డి, వై.నిఖిల్రెడ్డి వారి కుటుంబ సభ్యులతోపాటు వైఎస్సార్సీపీ, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు సమాధులపై



రాకెట్లలో దివంగత వై.నారాయణరెడ్డి, వై.రవీంద్రనాథ్రెడ్డి ఘాట్వద్ద నివాళులర్పిస్తున్న వై.మధుసూదన్రెడ్డి, వై.నిఖిల్రెడ్డి, సీపీఐ నాయకులు

పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేసిన కమ్యూనిస్టు యోధుడు రాకెట్ల నారాయణరెడ్డి అనికొనియాడారు. ఆయన భౌతికంగా లేకపోయినా ఆయన బాటలో ఆయన ఆశయాల సాధనకై కృషిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ఎం.నరసింహులు, వైఎస్సార్సీపీ నాయకులు ఎం.అశోక్కుమార్, గోవిందునాయక్, సి.పి.వీరన్న, ఎస్.తిప్పయ్య, మోపిడిసిద్దప్ప, ఆమిద్యాల రాజేష్, దయ్యాల నాగరాజు,వడ్డేఆంజినేయులు, బూదగవిధనుంజయ, నింబగల్లు హనుమప్ప, సీపీఐ నాయకులు మల్లికార్జున, శ్రీధర్, చెన్నరాయుడు, సుల్తాన్, మల్లేసి, కాంగ్రెస్ నాయకులు కొకుంట్ల శీన, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శుద్ధ జలం నీటి కోసం అగచాట్లు

అగళి, మే 24 ప్రభాతవార్త

మండల పరిధిలోని నందరాజనపల్లి, ఇరిగేపల్లి తదితర గ్రామాల్లో శుద్ధ జల నీటికోసం ప్రజలు అగచాట్లు పడుతున్నారు. నందరాజనపల్లి గ్రామంలో దాదాపు 10 రోజులుగా శుద్ధ జలం నీరు లేకపోవడంతో ఆ గ్రామస్తులు కర్ణాటక రాష్ట్రం కార్పేపల్లికిపోయి నీరు తెచ్చుకుంటున్నారు. అదే విధంగా ఇరిగేపల్లి, ఉల్లెకెర గ్రామస్తులు సైతం శుద్ధ జలం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో శుద్ధ జలాన్ని ప్రజలకు అందిస్తోంది. అగళి సంతమార్కెట్లో రూ.2కోట్ల అంచనా వ్యయంతో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం శుద్ధజల నీటి పథకాన్ని మంజూరు చేసింది. బోరు వేసి నీటిని అందులోకి విడిచి నీటిని వృద్ధి చేసి 18 గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా స్టీల్ సిస్టన్లోకి వదిలి నీటిని సరఫరా చేస్తున్నారు. ఐదు రూపాయల కాయిన్ వేస్తే బిందె నీరు వస్తుంది. ఆ శుద్ధ నీటి కోసం వేసిన బోర్లలో సక్రమంగా నీరు రాక కొన్ని రోజులు ఇబ్బంది పడ్డారు. కొన్ని రోజుల నుంచి రొళ్ల మండల ం నుంచి నీటిని 18 గ్రామాలకు సరఫరా చేశారు. శనివారం కరెంటు లేకపోవడంతో మండల కేంద్రంలో సైతం నీటి కోసం ఇబ్బందులు పడ్డారు. నీటిని సిస్టన్లోకి సరఫరా చేసే వారు సరైన వేళకు సక్రమంగా సరఫరా చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## 220 కొత్త రేషన్కార్డులకు ఇకెవైసి పూర్తి అయి తహశీల్దార్ లాగిన్లోకి

అగళి, మే 24 ప్రభాతవార్త

ప్రభుత్వం పేదలకోసం కొత్తరేషన్కార్డులు ఇవ్వడానికిఅవకాశం కల్పించింది. కొత్తరేషన్కార్డులతోపాటు మార్పులు, చేర్పులకు కూడా అవకాశం కల్పించింది. రాష్ట్ర పౌర సరఫరా శాఖ మాత్రం దరఖాస్తు చేసుకుని 21 రోజులకే రేషన్కార్డులను అందిస్తామని తెలిపింది. మండలంలోని సచివాలయాల్లో రేషన్కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు కొత్తగా 220 మంది రేషన్కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఇకెవైసి పూర్తి చేసుకుని తహశీల్దారు లాగిన్లోకి వెళ్లినట్లు సిఎస్డిటి భాగ్యమ్మ తెలిపారు. కొత్త రేషన్కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నవారు తప్పనిసరిగా ఇకెవైసి పూర్తి అయితేనే తహశీల్దారు లాగిన్లోకి వెళ్తాయి, ఇంకా మండల వ్యాప్తంగా, సచివాలయాల వారీగా రేషన్కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఇకెవైసి పూర్తి చేసుకోక వందలాది దరఖాస్తులు విఆర్ఓ లాగిన్లోనే ఉండిపోయాయి. విఆర్ఓ లాగిన్లో ఉన్న దరఖాస్తులకు ఇకెవైసి పూర్తి చేసుకుంటే తహశీల్దారు లాగిన్లోకి వెళ్తాయి. తహశీల్దారు లాగిన్లోకి వెళ్లినవి కొత్త రేషన్కార్డులు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. కావున రేషన్కార్డుల కోసం కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారు, మార్పులు చేర్పులు చేసుకున్న వారు తప్పనిసరిగా విఆర్ఓ లాగిన్లో ఉన్నవారికి ఇకెవైసి చేస్తేనే కొత్తరేషన్ కార్డులు వస్తాయి, లేకుంటే దరఖాస్తు చేసుకుని అలానే వదిలితే విఆర్ఓ లాగిన్లోనే ఉండిపోతాయి. ఇది గమనించి తప్పనిసరిగా ఇకెవైసి చేసుకోవాల్సి ఉంది.

## పది బయాలజికల్ పరీక్షకి 82.97 శాతం హాజరు

**కొత్తచెరువు మే 24 ప్రభాతవార్త.** : పదో తరగతి సప్లమెంటరీ పరీక్షల్లో భాగంగా శనివారం సత్య సాయి జిల్లావ్యాప్తంగా బయాలజికల్ సైన్స్ పరీక్షకి 82.97 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని డిఇఒ క్రిష్టప్ప తెలపారు జిల్లావ్యాప్తంగా మొత్తం 34 పరీక్ష కేంద్రాల్లో 3571 మంది విద్యార్థులకు గాను 2963 మంది విద్యార్థులు పరీక్షకి హాజరయ్యారు 608 మంది విద్యార్థులు పరీక్షకి గైరహాజరయ్యారు అలాగే ఓపెన్ టెన్త్ సప్లమెంటరీ పరీక్ష ఏడు సెంటర్లలో 105 పరీక్ష రాయవలసి ఉండగా 69 మంది విద్యార్థులు హాజరయ్యారు 36 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు హాజరు నమోదు శాతం 65.71 నమోదయింది అలాగే ఓపెన్ ఇంటర్ నాలుగు సెంటర్లలో పరీక్షలు నిర్వహించగా 83 మందికి గాను 63 మంది విద్యార్థులు హాజరయ్యారు 19 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు హాజరు శాతం 77.11 నమోదు అయిందనీ డిఇఒ తెలిపారు.

## సవాళ్లు మాని సమైక్య ఉద్యమానికి కలిసి రండి

- ఎమ్మెల్యే కాలవ, ఎంఎల్సి శివరామిరెడ్డిలకు సిపిఐ జగదీష్ హితువు

గుంతకల్లు, మే 24 ప్రభాతవార్త




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర నాయకులు జగదీష్

హంద్రీనీవా పై రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఎంఎల్సి శివరామిరెడ్డిలు సవాళ్లు, ప్రతి సవాళ్లు మాని సమైక్య ఉద్యమానికి కలిసి రావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ హితువు పలికారు. శనివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొన్ని రోజులుగా వీరిద్దరి మధ్య సవాళ్లు కొనసాగుతున్న నేపథ్యంలో జగదీష్ పై విధంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హంద్రీనీవాలో పారుతున్న కృష్ణా జలాలను పిల్ల కాలువలు (డిస్టిబ్యూటరీల) ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాకు సాగునీరు అందించడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సి వుందన్నారు. పిల్ల కాలువల ద్వారా దాదాపు 3.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాల్సి వుండగా ప్రభుత్వం ఇంతవరకు పని మొదలు పెట్టలేదని పేర్కొన్నారు. హంద్రీనీవా కాలువలో నీరు ప్రవహిస్తున్నా వాడుకోకపోవడం బాధాకరమన్నారు. అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే కర్నూలు, అనంతపురం, చిత్తూరు ప్రాంతాల్లో కాలువలు తవ్వి 6 లక్షల ఎకరాలకు నీరు అందించాలన్న లక్ష్యం నెరవేరడం లేదన్నారు. హంద్రీనీవా ఘనత తమదంటే తమదని వైసిపి, తెలుగుదేశం నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారే తప్ప ఫలితం శూన్యమన్నారు. వామపక్ష పార్టీలతో పాటు, ప్రజలు, ఇతర నాయకుల పోరాట ఫలితమే హంద్రీనీవాను సాధించుకోవడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. హంద్రీనీవా ప్రారంభించి 15 ఏళ్లు గడిచినా దాని లక్ష్యం మాత్రం నెరవేరకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా వారు వామపక్ష పార్టీలు చేసే ఉద్యమాల్లో కలిసి వచ్చి హంద్రీనీవా లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా ఉద్యమించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు గోవిందు, నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న వివిధ రాజకీయ ప్రముఖులు



మాజీ మంత్రి పాల్గొన్న దృశ్యం



మాజీ ఎమ్మెల్సీ పాల్గొన్న దృశ్యం

అమరాపురం మే 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వాసవి విద్యా మందిరం పాఠశాల ఆవరణంలో శనివారం హలుకూరు ఆర్ఎంసి కళాశాల ప్రిన్సిపాల్ మద్దనకుంట మంజునాథ్ అల్లుడుపుల్లికుంట నాగరాజు, రాధల వివాహ వేడుకల్లో మడకశిర నియోజకవర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఇందులో మాజీ మంత్రి సిడబ్ల్యుసి సభ్యుడు రఘువీరారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి, తదితరులు వేరువేరుగా విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా వివిధ పార్టీల రాజకీయ ప్రముఖులు కూడా పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. విచ్చేసిన ప్రముఖులకు నిర్వాహకులు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ గణేష్, జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి ,మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి,,సర్పంచ్ పాండు, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు స్టూడియో హనుమంతు, టిడిపి రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ శివరాజ్ యాదవ్, చంద్రప్ప, రఘు, మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి, గౌడనకుంట డి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## 29నప్రతిభా పురష్కారాలకు దరఖాస్తు చేసుకోండి...!

ధర్మవరం, మే 24(ప్రభాతవార్త)

పదవతరగతి,ఇంటర్లో ప్రతిభ కనబరచిన కురుబ విద్యార్థినీ, విద్యార్థులకు ఈనెల 29న ప్రతిభా పురస్కారాలకు ఇంకా దరఖాస్తు చేసుకోని వారు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని యశోదమ్మ వకీలుపెద్దయ్య కురుబ కళ్యాణమండపం కమిటి శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది.ఈ ప్రతిభా పురస్కారాలు ప్రధానఉత్సవం కార్యక్రమానికి తల్లిదండ్రులు, డైరెక్టర్లు కమిటి సభ్యులు, కులస్థులు పాల్గొని విజయవంతం చేయాలని కమిటి పేర్కొంది.

## గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

గుత్తి, మే 24 ప్రభాతవార్త

గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా గుత్తి పట్టణం అనంతపురం రోడ్డు నుండి ఎన్టీఆర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో జై జవాన్ జై కిసాన్, మురళీనాయక్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ర్యాలీని ఉద్దేశించి కళాశాల ఎండి రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఆపరేషన్ సింధార్ పేరుతో భారత దేశ సత్తా చాటిన సైనికులకు మద్దతుగా ఈ తిరంగా ర్యాలీని నిర్వహించామన్నారు, ఆపరేషన్ సింధూర్లో మన సైనికుల ధైర్య సామర్థ్యాన్ని, మనం తయారు చేసుకున్న ఆయుధాల సత్తా చూశామన్నారు. ఆపరేషన్ సింధూర్తో ఈ రోజు ప్రపంచ దేశాల్లో భారత్ ప్రతిష్ట పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ ర్యాలీలో గేట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఏఒ ఇంతియాజ్బాష, ,అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




గేట్స్ విద్యార్థులు ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

05ATP24_05ATP24.qxd 24-05-2025 PM 10:52 Page 1



## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

**- బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్**

**పుట్లూరు, మే 24 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న కొనకొండ్ల రాజేష్

పుట్లూరు మండలంలో భారతీయ జనతాపార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్య కర్త కష్టపడి పని చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ సూచించారు. ఈ సందర్భంగా శని వారం పుట్లూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయ న మాట్లాడుతూ పార్టీలో సభ్యులందరినీ కలుపుకొని పోవాలని, మండల కమిటీ పూర్తి చేయాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రజలకు చేస్తున్న సేవల గురించి వివరించాలన్నారు. విశ్వకర్మ యోజన పథకం ద్వారా ప్రజలకు అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇచ్చి వ్యాపారము చేసుకునే దిశగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని 18 రకాల చేతివృత్తుల వారికి ఈ పథకం ఉపయోగపడుతుం దన్నారు. ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, ప్రతి రైతుకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా పెట్టుబడి సాయం 6 వేల రూపాయలు, సబ్సిడీలో ఎరువులు ఇలా ఎన్నో రకాల పథకాలు తీసుకొచ్చారన్నారు. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి వివరించాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి, రాయలసీమ రజక జోనల్ ఇన్‌చార్జ్ ఎల్లన్న గారి రామాంజి, జిల్లా నాయ కులు కపటం దామోదర్, కుమ్మెత చంద్రశేఖర్‌రెడ్డి, మునుగురు ధనుంజయ రెడ్డి, పోతుల గంగాధర్, నారాయణస్వామి, రాగేని రామాంజియాదవ్, పుట్లూరు మండల అధ్యక్షులు గురుజారి సుబ్బారాయుడు, శింగనమల మండల అధ్యక్షులు బొమ్మన ఓబిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరంగనాథస్వామికి విశేషపూజలు

**తాడిపత్రిరూరల్, మే 24 ప్రభాతవార్త**



తాడిపత్రి మండలం ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామికి శనివారం విశేష పూజలు నిర్వహిం చారు. ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చ నలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతు డైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. భక్తుల రద్దీతో కోన పరిసరాలు సందడిగా మారాయి. పలువురు భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తమ మొక్కులు చెల్లించు కున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజినేయులు, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

## పుట్లూరులో తిరంగా ర్యాలీ




తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**పుట్లూరు, మే 24 ప్రభాతవార్త**

ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం పట్ల భారత మిలటరీ బలగాలకు మద్దతుగా పుట్లూరు మండల కేంద్రంలో శనివారం పార్టీలకు అతీతంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. భారత దేశ సైనికులకు, భారత మిలిటరీ అధికారులకు, సింధూర్ ఆపరేషన్‌లో పాల్గొన్న అధికారులకు పార్టీలకు అతీతంగా భారతదేశ ప్రజలు అండగా వుంటామని తెలుపుతూ ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. పాకిస్థాన్‌తో ఎప్పుడు యుద్ధం వచ్చినా భారతదేశ ప్రజలు భారత సైనికులకు, అధికారులకు ఎప్పుడూ అండగా వుంటామని భరోసా కల్పించడానికి ఈ ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం భారత్ మాతాకీ జై, జై జవాన్, జై కిసాన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ తిరంగా ర్యాలీలో పార్టీలకు అతీతంగా పుట్లూరు మండల ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## వాహనాల తనిఖీ

**పుట్లూరు, మే 24 ప్రభాతవార్త**



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ

పుట్లూరు శివారు ప్రాంతంలో ఎస్ఐ వెంకట నరసింహ శనివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ వాహన దారుల లైసెన్స్‌లు, ఆర్‌సి, తదితర వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ వాహన దారులు ట్రాఫిక్ నిబంధ నలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఆర్‌సిలు, లైసెన్స్‌లు, హెల్మెట్లు కలిగి వుండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను వాహనాల్లో తరలించరాదని, అతివేగం ప్రమాదకరమన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని ఎస్ఐ వాహనదారులకు తెలియచేశారు. ఈ తనిఖీలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వలిమ వేడుకకు హాజరైన రమేష్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, మే 24 ప్రభాతవార్త**



వేడుకలో పాల్గొన్న రమేష్‌రెడ్డి

తాడిపత్రి పట్టణంలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం జరిగిన వలిమ వేడకకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## సమాచార హక్కు చట్టం నిర్వీర్యం

**అనంతపురం వైద్యం మే 24 ప్రభాతవార్త**

సమాచార హక్కు చట్టం పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందని పేరుకు మాత్రమే సమాచార హక్కు చట్టం సామాన్యుని చేతులో బ్రహ్మాస్త్రం అనే నినాదాలు తప్ప సమాచార హక్కు చట్టంపై అధికారులకు కనీస అవగాహన లేకుండా వారికి తోచిన విధంగా సమాచారాన్ని ఇస్తూ సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఫైట్ ఫర్ రైట్స్ వ్యవస్థాపకులు కేపీ రాజు అన్నారు. సమాచార హక్కు చట్టాన్ని కాపాడాల్సిన జిల్లా స్థాయి అధికారులే నిర్లక్ష్య ధోరణితో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకటవ రెండో పట్టణ పోలీస్ స్టేషన్ సిఐలకు సమాచారం కావాలని సమాచార హక్కు చట్టం ద్వారా కోరగా ప్రశ్నలు స్పష్టంగా లేవంటూ వారికి తోచిన జవాబు పంపారని అన్నారు. సమాచార హక్కు చట్టం సక్రమంగా అమలు అయ్యేలాగా దశలవారీగా ఉద్యమం చేపడతామని ఈ సంద ర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల కొండయ్య ఆర్టిఐ యాక్టివిస్ట్, ఫైట్ ఫర్ రైట్స్ వ్యవస్థాపకులు కెపి రాజు, శంకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ సంఘాల జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి, రామకృష్ణ, సూరి, ఏ పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ అద్భుతమైన విజయం

**-ఉరవకొండలో బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర**

**ఉరవకొండ, మే 24 ప్రభాతవార్త**




బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన తిరంగా యాత్ర దృశ్యం

పాల్గామ్ ఉగ్రదాడికి ప్రతిచర్యగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ అద్భుతమైన విజయమని బీజేపీ నాయకులు మాదినేని లక్ష్మినారాయణ, వడ్ల ధనుంజయ, మాల పాటి హరి, శ్రీరామ్, నిరంజన్ తదితరులు పేర్కొన్నారు. భారత సైన్యానికి మద్దతుగా శనివారం సాయంత్రం ఉరవకొండ పట్టణంలో మతాలకు, కులాలకు అతీతంగా తిరంగా యాత్రను నిర్వహించారు. జాతీయ జండాను చేతబట్టి మేరా భారత్ మహాన్, ఉగ్రవాదం నశించాలంటూ ప్రధాన రోడ్డు గుండా క్లాక్‌టవర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌లోని 11 ఉగ్రస్థావరాలను భారత సైన్యం ధ్వంసంచేసి ఉగ్రవాదులను అంతమొందించి పాకిస్తాన్‌కు గట్టి హెచ్చరికలు జారీ చేసిందన్నారు. భారతదేశ శౌర్య పరాక్రమాలను ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన భారత త్రివిధ దళాల సైనికులకు దేశం మొత్తం తోడుగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాకే వసంత్, సీమల సూరి, బెస్త రామాంజినేయులు, కటిక కృష్ణారావు, వెంకట్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి సప్లిమెంటరీ బయోలజీ సైన్సు పరీక్షకు 258 మంది గైర్హాజరు

**-1,013 మందికిగాను 755 మంది విద్యార్థులు హాజరు**

**ఉరవకొండ, మే 24 ప్రభాతవార్త**

10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో భాగంగా శనివారం జరిగిన బయోలజీ సైన్సు పరీక్షకు 258 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఐదు పరీక్షా కేంద్రాల్లో జరిగిన పరీక్షకు 1,013 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 755 మంది హాజరయ్యారు. స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంల్లో 223 మందికిగాను 162 మంది హాజరుకాగా 71 మంది గైర్హాజరయ్యారు. జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 212 మందికిగాను 156 మంది హాజరుకాగా 56 మంది గైర్హాజరయ్యారు. జెడ్పీ బాలికోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 180 మందికిగాను 137 మంది హాజరుకాగా 43 మంది గైర్హాజరయ్యారు. వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల కేంద్రంలో 206 మందికిగాను 159 మంది హాజరుకాగా 47 మంది గైర్హాజరయ్యారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 182 మందికిగాను 141 మంది హాజరుకాగా 41 మంది గైర్హాజరయ్యారు.

## చిరస్మరణీయులు కమ్యూనిస్టు యోధుడు రాకెట్ల నారాయణరెడ్డి

**-వర్ధంతి సందర్బంగా ఘనంగా నివాళులర్పించిన సీపీఐ నాయకులు**

**ఉరవకొండ, మే 24 ప్రభాతవార్త**




ఉరవకొండలోని పార్టీ కార్యాలయంలో చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

అణగారిన వర్గాల ప్రజల సంక్షేమ, రైతు సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసి తన జీవితానే ధారపోసిన కమ్యూ నిస్టు యోధుడు దివంగత రాకెట్ల నారాయణరెడ్డి చిరస్మరణీయులని సీపీఐ నియోజకవర్గ కార్యదరి ్శ మల్లికార్జున, సీనియర్ నాయకులు శ్రీధర్, చెన్నరాయుడు, సుల్తాన్, మల్లేష్ తదితరులు పేర్కొన్నారు. రాకెట్ల నారాయణరెడ్డి 30వ వర్ధంతి సందర్భంగా శనివారం వారు మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలోని నారాయణరెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి సమాధులపై పార్టీ జెండాలు కప్పి పూలమాలలువేసి నివాళులర్పించిన అనంతరం పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో నారాయణరెడ్డి చిత్రపటంవద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కౌకుంట్లలో మిగులు భూములను పేదలకు పంచాలని రాకెట్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నడిచిన ఉద్యమం నాడు రాష్ట్రంలోనే ప్రకంపనలు సృష్టించగా అప్పటి ముఖ్యంత్రి ఎన్టీఆర్ స్పందించి భూ సమారాధన పేరుతో పేదలకు 1,200 ఎకరాల భూమిని పంపిణీ చేశారన్నారు. ఆయన ఎదుగుదలను చూసి ఓర్వలేని కొన్ని శక్తులు 1995లో నారాయణరెడ్డితోపాటు కుమారుడు రవీంద్రనాథ్‌రెడ్డిను హతమార్చారని పేర్కొన్నారు. భౌతికంగా నారాయణరెడ్డి లేకపోయినా ఆయన చూపిన మార్గంలో పేదల పక్షాణ సీపీఐ పోరాటాలు కొనసాగిస్తుందన్నారు.

## కౌలు రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులుగా సురేష్, వెంకటేశులు

**-ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించిన జిల్లా కార్యదర్శి ఎం.బాలరంగయ్య**

**ఉరవకొండ, మే 24 ప్రభాతవార్త**






కౌలు రైతు సంఘం అధ్యక్షులు రేణుమాకులపల్లి సురేష్, కార్యదర్శి పెద్దముష్టూరు వెంకటేశులు

కౌలు రైతుసంఘం ఉరవకొండ నియోజకవర్గఅధ్యక్షులుగా రేణుమాకుల పల్లి గ్రామానికిచెందిన సురేష్, కార్యదర్శిపెద్దముష్టూరుకు చెందిన వెంకటే శులు నియమితులయ్యారు. సంఘం రాష్ట్రకార్యదర్శి ఎం.హరిబాబు ఆదేశాల మేరకు వారిని ఏకగ్రీవంగాఎన్నుకున్నట్లు సంఘం జిల్లాకార్యదర్శి ఎం.బాల రంగయ్య శనివారం తెలిపారు. నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా చిన్న ముష్టూరు శీనప్ప, పెద్దముష్టూరు శీనప్ప, మోపిడి సిద్దప్ప, కమిటీ కార్యవర్గ సభ్యులుగా తిమ్మప్ప, నారాయణస్వామి, మురళి, ధనుంజయ, రామాంజినే యులును ఎనునకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కమిటీ నూతన అధ్యక్ష కార్యదర్శులు సురేష్, వెంకటేశులు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకముంచి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం నూతన కౌలుచట్టం అమలు చేయాలని, గ్రామసభల ద్వారా కౌలు రైతులందరికీ సీసీఆర్సీ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్యాంకుల ద్వారా పంటరుణాలు అందించాలని, రాయితీతో విత్తనాలు, పురుగుల మందులు ఇవ్వాలన్నారు. ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకు గ్రామ పంచనామా ఆధారంగా 10లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా అందించాల న్నారు. భూమిలేని పేదలకు గ్రామాల్లో దేవాలయాల భూములను కౌలుకు ఇవ్వాలని కోరారు. ముందస్తు కౌలు లేకుండా పంట కోతల తరువాత చెల్లించే విధంగా ప్రభుత్వం నూతన విధానం అమలు చేయాలని, అన్ని పంటలకు మార్కెట్ సౌకర్యం, గిట్టుబాటు ధర చట్టంచేసి నష్టపోకుండా కౌలు రైతులను ఆదుకోవాలన్నారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎ.రంగారెడ్డి, ఎం.బాలరంగయ్యకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

సాకులు చూపుతున్న పాలకులు...

## నీటి సమస్యకు పరిష్కారం ఎప్పుడో





మరమ్మత్తులకు గురైన బోరుమోటారు, ధ్వంసం అయిన ఫీజ్‌క్యారియర్లు

**ఓబుళదేవరచెరువు, మే 24, ప్రభాతవార్త**

గత 15 రోజులకు పైగా మండల పరిధిలోని బత్తినిపల్లి గ్రామంలో ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీటి సమస్యను పరిష్కరించాల్సిన పాలకులు సాకులు చూపుతూ కాలయాపన చేస్తూ ప్రజలకు నీటి కష్టాలను మరింత పెంచుతున్నారు. వేసవిలో నీటి సమస్యతో ప్రజలు ఎక్కడా ఇబ్బం దులకు గురికాకుడదని ప్రభుత్వం చెబుతున్నప్పటికి పాలకులు పెడచెవిన పెడుతున్న సంఘటన ఇక్కడ చోటుచేసుకుంది. భూగర్భజలాలు పుష్కలంగా ఉన్నా ఇక్కడి ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారంటే పాలకులు, అధికారుల నిర్లక్ష్యం ఏమేరకు ఉందో తెలుస్తోంది.

వివరాల్లోకి వెళితే 15 రోజుల క్రితం గ్రామానికి మంచినీటిని సరఫరా చేస్తున్న బోరు మరమ్మత్తులకు గురైంది. మరో బోరు ద్వారా గ్రామంలో అరకొరగా నీటి సరఫరా జరుగుతోంది. ఈ బోరు ద్వారా కేవలం కొన్ని ఇళ్లకు మాత్రమే నీరు సరఫరా అవుతోంది. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రజలు కాలం వెళ్లదీస్తున్నారు. ఆ గ్రామ ప్రజలు ప్రభాతవార్త విలేఖరిని సంప్రదించడంతో వారి పడుతున్న కష్టాలను ప్రస్తావిస్తూ మరుసటి రోజు శుక్రవారం బత్తినిపల్లిలో తాగునీటి ఇబ్బందులు అన్న శీర్షికన ప్రభాతవార్తలో కథనం వెలువడింది. తాగునీటి సమస్యకు పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సిన పాలకులు విలేఖరితో వాగ్వివాదానికి దిగారు. నీరు సరఫరా అవ్వని కాలనీ వాసులు స్టార్టర్, ఫీజుల ధ్వంసం చేసి నీటి సరఫరాకు అడ్డుతుగులుతున్నారని వాదనకు దిగి పరిష్కారం ఎలా చేయాలో చెప్పాలని వితండవాదానికి దిగారు. ఎన్నికల సమయంలో మీ సమస్యలన్నీ పరిష్కరిస్తాం, మెరుగైన పాలన అందిస్తాం, మీకు కిరీటాలు పెడతాం అని ఓటర్ల కాళ్లవేళ్లా పడి మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్న రాజకీయ నాయకులు ఎన్నికల్లో గెలుపొందాకా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకూ సమంజసమో వారికే తెలియాలి. మరమ్మతులకు గురైన మోటారు ఇప్పటికి కూడా బోరుబావిలోనే ఉండడం కొసమెరుపు.

## ఇంటి పట్టాలు మంజూరు చేయాలని వినతి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

**తనకల్లు, మే 24 ప్రభాతవార్త**

తనకల్లు మండల వ్యాప్తంగా ఇళ్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శనివారం తహశీల్దార్ సువర్ణసుందరమ్మకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కదిరప్ప మాట్లాడుతూ తనకల్లు మండల వ్యాప్తంగా అనేక మంది నిరుపేదలకు సొంత ఇళ్లు లేక అద్దె ఇళ్లలో వుంటూ జీవనం సాగిస్తూ అద్దెలు కూడా చెల్లించలేని పరిస్థితిలో వున్నారన్నారు. కావునా అటువంటి వారికి మండలంలోని బొంతలపల్లి గ్రామ సమీపంలోని 183-ఏ సర్వేనెంబర్‌లోని 4.28 ఎకరాల్లో ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఈ విషయమై గతంలో జిల్లా కలెక్టర్, ఆర్డీఒ, తహశీల్దార్‌కు వినతిపత్రాలను అందచేయడం జరిగిందని అయినా కూడా ఇంటి పట్టాలు మంజూరు చేయలేదన్నారు. కావునా ఇప్పటికైనా నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని ఆయన తహశీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో చౌడప్పయాదవ్, రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీఅభయాంజనేయస్వామికి ఆకుపూజలు

**అమడగూరు, మే 24 ప్రభాతవార్త**



పూజల్లో పాల్గొన్న ఎంపిటిసి కుటుంబసభ్యులు

మండలంలోని ఏ.కొత్తపల్లి బొబ్బిలి కోట గ్రామంలో వెలసిన శ్రీఅభయాంజనేయస్వామి దేవా లయంలో శనివారం అమడుగూరు గ్రామపంచాయతీ ఎంపిటిసి వెంకటరమణ అలియాస్ పెద్ద ప్పయ్య కుటుంబ సభ్యులు ఆంజనే యస్వామికి ఘనంగా ఆకుపూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు గణేష్ స్వామివారికి అభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలు అలంకరించి ఆలయానికి విచ్చేసిన భక్తాదులకు పంచామృతము తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం ఆకుపూజలు నిర్వహించిన పెద్దప్పయ్య కుటుంబ సభ్యులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా వుండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పెద్దప్పయ్య దంపతులు, కుమారులు గంగులప్ప దంపతులు, శివ దంపతులు, కుమారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైసిపి యువజన విభాగం అధ్యక్షుడిగా శిరగం హరినాథరెడ్డి

**ఓబుళదేవరచెరువు, మే 24, ప్రభాతవార్త**



హరినాథ్‌రెడ్డి



రమేష్‌నాయక్

వైఎస్సార్‌సిపి యువజన విభా గం మండల అధ్య క్షుడిగా వంచిరెడ్డి పల్లికి చెందిన శిరగం హరినాథ రెడ్డిని ఎంపిక చేస్తూ ఆ పార్టీ అధిష్టానం ఉత్తర్వు లు జారీ చేసింది. ఎస్టీసెల్ మండల అధ్యక్షుడిగా నాయనాకోట తాండాకు చెందిన లాల్కు రమేష్‌నాయక్‌ను ఎంపిక చేసింది. పార్టీ అభివృద్ధికి, ప్రజా, కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వేర్వేరు ప్రకటనల్లో వారు తెలిపారు. తమ ఎంపికకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, జడ్పీటిసి కుర్లి దామోదర్‌రెడ్డి, ఎంపీపి తుమ్మల పర్వీన్‌భాను, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ లక్ష్మీపతిరెడ్డిమరియు ఇతర నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## సచివాలయ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీడీవో

**నల్లచెరువు, మే 24, ప్రభాత వార్త**

మండలంలోని సచివాలయం 2లో పనిచేస్తున్న అధికారులు సమయపాలన పాటించడం లేదని ఎంపీడీవో రఘునాథ్ గుప్తా ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని సచివాలయం 2.ను ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ చేశారు సచివాలయంలోని హాజరు పట్టిన పరిశీలించగా సచివాలయంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ మధుశ్రీ, వెల్ఫేర్ అసిస్టెంట్ విజయ్ కాంత్ రెడ్డి, సెలవు తీసుకోకుండా అలాగే విధులు కూడా హాజరు కాలేదని ఎంపీడీవో ఆగ్రహం వ్యక్తం చేశారు సచివాలయాలకు రాని ఉద్యోగులకు ఫోన్లో సంప్రదించగా సరైన సమాధానం చెప్పలేదని ఎంపీడీవో పేర్కొన్నారు. సమయపాలన పాటించని ఉద్యోగులపై ఉన్నతాధికారుల దృష్టికి తిసికెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు..

## కడపలో జరిగే మహానాడుకు తరలి రండి

**- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**



టిడిపి నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం కలెక్టరేట్, మే 23 ప్రభాతవార్త**

ఈనెల 27 నుండి కడపలో జరగనున్న రాష్ట్ర స్థాయి తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో మహానాడుకు తరలి వెళ్లేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపి అంబికా లక్ష్మినారా యణ, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు లక్ష్మినారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, నాయకులు పాల్గొన్నారు. ఈ నెల 27 నుండి మూడు రోజుల పాటు మహానాడు జరగనున్న నేపథ్యంలో ఏ రోజు అక్కడికి వెళ్లాలి కార్యకర్తలు వచ్చేందుకు వాహనాలు, భోజన సౌకర్యం వంటి వాటి గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వాసు పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శు లు తలారి ఆదినారాయణ, బుగ్గయ్యచౌదరి, టిడిపి సీనియర్ నాయకుడు తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మినరసింహ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్‌అహ్మద్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, జిల్లా తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, మాజీ జెడ్‌పి ఛైర్మన్ చమన్‌సాబ్ తనయుడు, టిడిపి నాయకుడు ఉమర్ ముక్తియార్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి రేషన్ దుకాణం వద్ద ఎంపి, సిఎం ఫోటోలు ఉండే విధంగా బ్యానర్‌ను ఏర్పాటు చేయాలి

**- ఎమ్మార్వో దేవేంద్ర నాయక్**

**నంబులపూలకుంట మే 24 ప్రభాతవార్త**



మండల కేంద్రం మండల పరిధిలో ప్రతి చౌక దుకాణాల వద్ద తప్పనిసరిగా ప్రధాన మంత్రి మన ముఖ్యమంత్రి ఫోటోలు ఉండే విధంగా ఏర్పాటు చేయాలని ఎమ్మార్వో దేవేందర్ నాయక్ మనం విలేకరులతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రం పరిధిలో ఉండే చౌక దుకాణం వద్ద రేషన్ డీలర్లు ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి 8 గంటల వరకు రేషన్ డీలర్లు రేషన్ కార్డు లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి. అలాగే 65 సంవత్సరాలు పైబడిన వారికి దివ్యాంగులకి వారి ఇంటి వద్దకు వెళ్లి నిత్యావసరుకులు ఇవ్వాలని తెలపడం జరిగింది. రేషన్ కార్డు లబ్ధిదారులకు ఇబ్బంది కలిగించకుండా నిత్యవసర పంపిణీ చేయాలని తెలపడం జరిగింది. అలాగే తూకాలులో తేడాలు వచ్చిన రేషన్ కార్డు లబ్ధిదారులు నిత్యవసర సరుకులు ఇవ్వలేదని ఫిర్యాదులు వచ్చిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో తెలిపారు.

## విద్యలో రాణించాలంటే గురువే మూలం




కృష్ణకు ఆత్మీయ సత్కారం చేస్తున్న దృశ్యం.

**అనంతపురం కల్చరల్, మే 24 ప్రభాతవార్త**

త్యాగరాజ సంగీత సభ ప్రాంగణంలోని మంగళంపల్లి బాలమురళీకృష్ణ ఆడిటోరియంలో శనివారం సాయంత్రం నిర్వహించిన డాక్టర్ కే.వాగీష్ కృష్ణ శాస్త్రీయ సంగీత కచేరి సంగీత ప్రియుల్ని అలరించింది. సాంప్రదాయ సంగీతం నృత్యాలు అభ్యసన గురువు ద్వారానే నేర్చుకోవాలని శాస్త్రీయ సంగీత విద్వాంసులు వాగేష్ కృష్ణ పేర్కొన్నారు. నేటి యువత మాధ్యమాల ద్వారా విని నేర్చుకుంటున్నారు. అయితే గురువు లేని విద్య వ్యర్థము అని అన్నారు. అనంతరం ఆయన మధుర గాత్రంతో కీర్తనలను శ్రీ స్వీయ కృతి నాటరాగం వర్ణం "గణనాథమాంపాహి"తో ప్రారంభించి త్యాగరాజ కృతి జయ మోహని రాగం ఆది తాళంలో "యజ్ఞాదులు..ఓ రామ నీ నామం ఎంతో రుచిరా.".భద్రాచల రామదాసు కీర్తన "వీర హనుమ బహు పరాక్రమ" పురందరదాస కీర్తన, స్వీయ కృతి " రసికరంజని నిరంజనీ" దేవి స్తుతి రసికరంజని రాగం రూపక తాళంతో అందరినీ భక్తి రసభావంలో ఓలలాడించారు. వయోలిన్ పై పప్పు జ్ఞాన దేవ్, మృదంగంపై పెరవల్లి జయ భాస్కర్ వాయిద్య సహకారం అందజేశారు. కార్యక్రమానికి ముందు ముఖ్య అతిథులకు ఆత్మీయ సత్కారాలను చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ త్యాగరాజ సంగీత సభ వ్యవస్థాపకులు సీఎన్ జ్ఞానేశ్వరరావు, సంగీత కళాకారులు వీరాస్వామి, ఆచార్య సుధాకర్ బాబు, లతా శ్యామ్, నాగరాజు, శ్రీదేవి, జ్వాలాపురం శ్రీకాంత్, లంక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భరత నాట్యం. కూచిపూడి నృత్యంలలో సర్టిఫికెట్, డిప్లొమా పరీక్షలు

**అనంతపురం కల్చరల్, మే 24 ప్రభాతవార్త**

భరత నాట్యం, కూచిపూడి నృత్యంలలో సర్టిఫికెట్ డిప్లొమా పరీక్షలు కడప యోగి వేమన యూనివర్సిటీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా జరుగుతాయని అధికృత ధర్మవరం కూచిపూడి కళా కేంద్రం డైరెక్టర్ మంజులా కళ్యాణ్ పేర్కొన్నారు. కూచిపూడి కళా కేంద్రం డైరెక్టర్ మంజులా కళ్యాణ్ మాట్లాడుతూ..సనాతన సాంప్రదాయ నృత్యాలను నలు దిశల వ్యాపింప చేయాలనే ఉద్దేశంతో శ్రీ యోగి వేమన విశ్వవిద్యాలయం కడప వారు పరీక్షలను జూలై మాసంలో నిర్వహిస్తున్నారన్నారు. 10 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరూ పరీక్షలు రాసి ధృవీకరణ పత్రాలను పొందవచ్చును అన్నారు. డిప్లొమా ధ్రువీకరణ పత్రం కోసం పదోవ తరగతి, ఆ పైన పాస్ అయిన వారు అర్హులు అన్నారు. అభ్యర్థులు తాము శిక్షణ పొందిన సంస్థ లేదా గురువుచే శిక్షణ కాలం పత్రాన్ని తీసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు వివరములుకు సెక్రటరీ కూచిపూడి కళా కేంద్రం బండి గార్డెన్స్ రోడ్ ధర్మవరం సత్యసాయి జిల్లా 9493163544 సంప్రదించాలన్నారు.

## సర్‌ప్లస్ స్కూల్ అసిస్టెంట్లను పియస్ హెచ్‌ఎంల తర్వాత బదిలీ చేయడం అన్యాయం

**అనంతపురం న్యూటౌన్, మే 24 ప్రభాతవార్త**

ప్రస్తుతం బదిలీలలో ఎస్ఎను పిఎస్‌హెచ్ఎంల బదిలీల తర్వాత కౌన్సిలింగ్‌కు పిలవడం చాలా అన్యాయం అన్నారు. అలా చేయడం వల్ల సీనియర్ ఎస్ఎలకు అన్యాయం జరుగును, అలా కాకుండా ఆయా సబ్జెక్టుల వారిగా పిఎస్‌హెచ్ఎం ఖాళీలను చూపిస్తూ పిఎస్‌హెచ్ఎం/యుపి/జడ్పిలను కోరుకొనేటట్లు చూడవలసినదిగా కోరుతున్నట్లు తెలిపారు. అలాకాని పక్షంలో పిఎస్‌హెచ్ఎంగా విల్లింగ్ ఉన్న ఎస్ఎల నుంచి అనుమతి తీసుకొని పిఎస్‌హెచ్ఎంల లిస్ట్‌లో కలిపి వారితోపాటు కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరుతున్నట్లు తెలిపారు. అనంతరం డిఇఒకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

